रीजिस्ट्री सं डी — २२१
Registered No. D - 221
రిజిస్ట్రీ సంఖ్య డి - 221

[Price Rs. 5.00 Paise.
మూల్యము : రూ. 5.00 పైసలు.

विधायी-1 अनुभाग
राजभाषा खण्ड
डा. सं..........
तारीख..........

सत्यमेव जयते

# भारत का राजपत्र
# The Gazette of India
# భారత రాజపత్రము

असाधारण
**EXTRAORDINARY**
అసాధారణ

भाग XVI अनुभाग 1
**Part XVI Section 1**
భాగము XVI అనుభాగము 1

प्राधिकार से प्रकाशित
**PUBLISHED BY AUTHORITY**
ప్రాధికారము ద్వారా ప్రచురింపబడినది

| | | | | |
|---|---|---|---|---|
| सं. २ | नई दिल्ली | सोमवार | १८ जून, २००१ / १२ ज्येस्ठा, भं १९२३ शक | खंड १२ |
| No. 2 | New Delhi | Monday | 18th June, 2001 / 12th Jyestta Bha, 1923 Saka | Vol. 12 |
| సంఖ్య 2 | న్యూఢిల్లీ | సోమవారము | 18 జూన్, 2001 / 12 జ్యేష్ఠ, బ. 1023 శక | సంపుటము. 12 |

## MINISTRY OF LAW AND JUSTICE
## LEGISLATIVE DEPARTMENT

*New Delhi, 13th September, 2000 / 15 Bhadrapadh, Shu 1922 Saka*

The Translation in Telugu of the following, namely :-

(1) The Child Marriage Restraint Act, 1929 (Act No. 19 of 1929); (2) The Dramatic Performances Act, 1876 (Act No. 19 of 1876); (3) The Dakshina Bharat Hindi Prachar Sabha Act, 1964 (Act No. 14 of 1964); (4) The Hindu Marriages (Validation of proceedings) Act, 1960 (Act No. 19 of 1960); (5) The Hindu Inheritance (Removal of Disabilities) Act, 1928 (Act No. 12 of 1928); (6) The Hindu Gains of Learning Act, 1930 (Act No. 30 of 1930); (7) The State Acquisition of Lands for Union purposes (Validation) Act, 1954 (Act No. 23 of 1954) and (8) The Professions Tax Limitation (Amendment and Validation) Act 1940 (Act No. 61 of 1949) are hereby published under the authority of the President and shall be deemed to be the authoritative texts thereof in Telugu under clause (a) of Section 2 of the Authoritative Texts (Central Laws) Act, 1973 (50 of 1973).

శాసన మరియు న్యాయపాలన మంత్రిత్వశాఖ

(శాసన నిర్మాణ విభాగము)

*న్యూఢిల్లీ, 13 సెప్టెంబర్, 2000 / 15 భాద్రపద, శ. 1922 శక*

ఈ క్రింది చట్టములు ; అనగా :-

(1) ది చైల్డ్ మ్యారేజ్ రెస్ట్రెయింట్ యాక్టు, 1929 (1929 లోని 19వ చట్టము); (2) ది డ్రామాటిక్ పర్‌ఫార్‌మెన్‌సెస్ యాక్టు, 1876 (1876లోని 19వ చట్టము); (3) ది దక్షిణ భారత హిందీ ప్రచార సభ యాక్టు, 1964 (1964లోని 14వ చట్టము); (4) ది హిందూ మ్యారేజెస్ (వ్యాలిడేషన్ ఆఫ్ ప్రొసీడింగ్సు) యాక్టు, 1960 (1960లోని 19వ చట్టము); (5) ది హిందూ ఇన్‌హెరిటెన్స్ (రిమూవల్ ఆఫ్ డిస్ఎబిలిటీస్) యాక్టు, 1928 (1928లోని 12వ చట్టము); (6) ది హిందూ గేన్స్ ఆఫ్ లెర్నింగ్ యాక్టు, 1930 (1930లోని 30వ చట్టము); (7) ది స్టేట్ అక్విజేషన్ ఆఫ్ ల్యాండ్స్ ఫర్ యూనియన్ పర్‌పొసెస్ (వ్యాలిడేషన్) యాక్టు, 1954 (1954లోని 23వ చట్టము); మరియు (8) ది ప్రొపెషన్స్ ట్యాక్స్‌లిమిటేషన్ (ఎమెండ్‌మెంట్ అండ్ వ్యాలిడేషన్) యాక్టు, 1949 (1949లోని 61వ చట్టము); యొక్క తెలుగు అనువాదములను రాష్ట్రపతి ప్రాధికారము క్రింద ఇందుమూలముగా ప్రచురించడమైనది. ఈ అనువాదములను ఆ చట్టములకు, ప్రాధికృత పాఠముల (కేంద్ర శాసనముల) చట్టము, 1973 (1973లోని 50వ చట్టము) యొక్క 2వ పరిచ్ఛేదములోని ఖండము (ఏ) క్రింద ప్రాధికృత తెలుగు పాఠములైనట్లు భావించవలెను.

# హిందూ విద్వత్త్వాభిలాభముల చట్టము, 1930

## (1930 లోని 30వ చట్టము)

(25 జూలై, 1930)

### హిందూ అవిభక్త కుటుంబములోని సభ్యుడు అతని విద్వత్త్వవలన ఆర్జించిన ఆస్తిపై అతనికిగల హక్కులను గూర్చి సందేహములను తొలగించుటకైన చట్టము

ఒక హిందూ అవిభక్త కుటుంబములోని సభ్యుడు అతని విద్వత్త వలన ఆర్జించిన ఆస్తిపై అతనికి గల హక్కులను గూర్చిన సందేహములను తొలగించుట మరియు ఏకరూప నియమమును ఏర్పరుచుట ఉపయుక్తమైనందున ఈ క్రింది విధముగా శాసనము చేయడమైనది:—

1. (1) ఈ చట్టమును హిందూ విద్వత్త్వాభిలాభముల చట్టము, 1930 అని పేర్కొనవచ్చును. సంగ్రహనామము, విస్తరణ.

(2) ఇది జమ్మూ కాశ్మీరు రాజ్యము మినహా యావద్భారత దేశమునకు విస్తరించును.

2. ఈ చట్టములో విషయమునందైనను సందర్భమునందైనను విరుద్ధమేదేని ఉన్ననే తప్ప,— నిర్వచనములు.

(ఎ) "ఆర్జనదారు" అనగా హిందూ అవిభక్త కుటుంబములో తన విద్వత్త్వాభిలాభములను ఆర్జించునట్టి సభ్యుడు అని అర్థము;

(బి) "విద్వత్త్వాభిలాభములు" అనగా ఈ చట్టము ప్రారంభమగుటకు పూర్వమైనను, తరువాతయైనను సాధారణ ఫలితముగానో లేక అసాధారణ ఫలితముగానో, సారత: విద్వత్త్వవలన చేయబడిన ఆస్తి ఆర్జనలు, అని అర్థము; మరియు

(సి) "విద్వత్త" అనగా ప్రాథమిక, సాంకేతిక, వైజ్ఞానిక, ప్రత్యేక లేక సాధారణ విద్య, మరియు ఒక వ్యక్తి జీవనములో ఏదేని వ్యాపారమును, పరిశ్రమను, వృత్తిని లేక ఉపవృత్తిని అవలంబించుటకు సాధారణముగా ఉద్దేశింపబడిన అన్ని విధముల ప్రశిక్షణ అని అర్థము.

3. హిందూ శాసనమునకు చెందిన ఏదేని ఆచారము, నియమము లేక అర్థాన్వయము ఎట్లున్నను, ఆర్జనదారు యొక్క విద్వత్త్వాభిలాభములు ఏవియు ఈ క్రింది కారణమువలన మాత్రమే అతని అనితరమైన మరియు ప్రత్యేకమైన ఆస్తికాదని నిర్ణయింపబడరాదు,— కొన్ని కారణముల వలన మాత్రమే విద్వత్త్వాభిలాభముల ఆర్జనదారు యొక్క ప్రత్యేక ఆస్తి కాదని నిర్ణయింపబడరాదు

(ఎ) తన కుటుంబములోని జీవించియున్న లేక చనిపోయిన ఏ సభ్యుని చేతనైనను, తన కుటుంబపు సమిష్టి నిధుల సహాయముతోనైనను లేక అందలి ఎవరేని సభ్యుని నిధుల సహాయముతోనైనను, పూర్ణత: గాని భాగత: గాని అతనికి విద్వత్త చేకూర్చబడినదను కారణము, లేక

(బి) అతడు విద్వత్తును అర్జించుచున్నప్పుడు, పూర్ణత: గాని, భాగత: గాని, తన కుటుంబపు సమిష్టి నిధులతోనైనను అందలి ఎవరేని సభ్యుని నిధులతోనైనను, అతడు గాని అతని కుటుంబముగాని పోషింపబడినదను లేక భరింపబడినదను కారణము.

వ్యావృత్తి. 4. ఈ చట్టము ఈ క్రింది వాటికి ఏ విధముగనైనను భంగము కలిగించునని భావింపబడరాదు—

(ఎ) ఈ చట్టము ప్రారంభమగుటకు పూర్వము చేయబడిన, లేక అమలు పరచబడిన ఏదేని ఆస్తి అంతరణలోని నిబంధనలు లేక ప్రసంగతులు,

(బి) ఈ చట్టము ప్రారంభమగుటకు పూర్వమే ఏదేని వాటిల్లిన లేక చేయబడిన దాని యొక్క శాసనమాన్యత, శాసన అమాన్యత, ప్రభావము లేక పరిణామములు,

(సి) ఈ చట్టము ప్రారంభమగుటకు పూర్వము చేయబడిన సమిష్టి కుటుంబ ఆస్తి పంపకము క్రింద లేక పంపకమునకైన కరారు క్రింద కల్పింపబడిన ఏదేని హక్కు లేక బాధ్యత, లేక

(డి) అట్టి హక్కు లేక బాధ్యతను గూర్చిన ఏదేని ప్రత్యుపాయము లేక చర్య.

ఈ చట్టము ప్రారంభమైనపుడు న్యాయస్థానములో జరుగుచున్న ఏదేని చర్యలో, చట్టము ప్రారంభమగుటకు పూర్వము ఏదేని చేయబడినచో దానిని, ఈ చట్టము శాసనమాన్యతలేనిదిగ చేయుననిగాని, దానికి ఏ విధముగనైనను భంగము కలిగించుననిగాని భావింపబడరాదు,

మరియు ఇందు నిర్దేశింపబడిన అట్టి ఏదేని ప్రత్యుపాయమును మరియు ఏదేని చర్యను ఈ చట్టము చేయబడకుండినచో ఎట్లో అట్లే సందర్భానుసారముగ అమలుపరచవచ్చును, ప్రారంభించవచ్చును లేక కొనసాగించవచ్చును.